# వ్యవసాయ ఉత్పత్తి మార్కెటింగ్

**MODULE – 4**

**State Intervention in Agriculture Marketing Role of Various agencies (Andhra Pradesh Agro,MARKEED, State department, and FCI, Tobacco Board, Cotton Corporation ) and its impact on market efficiency. Agriculture Price Commission.**

**ESSAY QUESTIONS & ANSWERS.**

**ప్ర. 1. వ్యవసాయ ధరల కమీషన్ గూర్చి వ్రాయుము.**

వ్యవసాయక ధరల కమీషను ప్రభుత్వం 1965వ సం||లో నెలకొల్పినది. దీనినే ఇపుడు వ్యవసాయ ధరల, వ్యయ కమీషన్‌గా పిలుస్తున్నారు. ఈ కమీషన్ వ్యవసాయదారులు ఉత్పత్తి చేసిన ఉత్పత్తులకు లాభదాయకమైన ధరలను పొందే విధంగా ధర విధానాన్ని రూపొందించును. ఎప్పుడైతే అనుకూల పరిస్థితులు ఉంటాయో అప్పుడే పెట్టుబడులు పెట్టడాన్ని ప్రోత్సహించును. మార్కెట్ లో వినియోగదారుల అభిరుచులను బట్టి వ్యవసాయ వస్తువులను అందుబాటులో ఉంచడానికి విధాన పర చర్యలను ఈ కమీషన్ తీసుకొనును. ప్రతిసం||ము ముఖ్య వ్యవసాయ ఉత్పత్తులకు కనీస మద్దతు ధరలు (Minimum Support Prices) నిర్ణయించబడతాయి. ఈ కమీషన్ కనీసం 24 ప్రధానపంటలకు కనీస మద్దతు ధరలను సిఫార్సు చేయును. కనీస మద్దతు ధరలను సిఫార్సు చేయుటలో వ్యవసాయ ధరల మరియు వ్యయ కమీషన్ ఈ క్రింది అంశాలను పరిగణనలోకి తీసుకొనుము.

(1) పంట ఉత్పత్తికి అయ్యే వ్యయం,

(2) వ్యవసాయ వస్తువులకు ఉండే సప్లయి, డిమాండ్ల మధ్య ఉండే వ్యత్యాసం,

(3) కనీస మద్దతు ధరలను నిర్ణయించే సమయంలో అమలులో నున్న ధర పరిస్థితి,

(4) వ్యవసాయ, వ్యవసాయేతర రంగాల మధ్య వర్తక నిబంధనలు.

పై అంశాలను దృష్టిలో ఉంచుకొని వ్యవసాయ ధరల, వ్యయకమీషన్ రైతుల ప్రయోజనాలను కాపాడే ఉద్దేశంతో కనీస మద్దతు ధరలను ప్రకటించును. దీనితో రైతులకు నిశ్చిత పరిస్థితులు ఏర్పడతాయి. దీనివల్ల సంబంధిత పంటను పండించడం ద్వారా ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధరలు లభించుననే నమ్మకంతో రైతులు పంటల విస్తీర్ణతను పెంచెదరు. దీనివలన వ్యవసాయ

ఆదాయాలు పెరిగే అవకాశం ఉన్నది. ఈ విధంగా ఉత్పత్తి జరిగిన వ్యవసాయ ఉత్పత్తులు వినియోగ అవసరాలకు సరసమైన ధరలలో విక్రయం జరుగును. ఆ విధంగా రైతుల ప్రయోజనాలు కాపాడబడతాయి. వ్యవసాయ ఉత్పత్తులకు మద్దతు ధరలు నిర్ణయించుటతో అనిశ్చిత పరిస్థితులు తొలగిపోయి రైతులు వారివారి పంటలను స్వేచ్ఛగా పండించుకోగలిగెదరు.

ప్రభుత్వం కనీస మద్దతు ధరలను ప్రకటించడంతో రైతులు సంతోషంగా ఉండి, ఈ విధానం వారికి ఒక వరంగా భావించెదరు. ఇటీవలి పరిస్థితిని పరిశీలించినచో, రైతులు తమ ఉత్పత్తులకు సరైన గిట్టుబాటు ధరను పొందలేక అప్పులతో సతమతం అవుతున్నారు. వడ్డీ వ్యాపారుల ఆగడాలను తట్టుకోలేక ఆత్మహత్యలకు పాల్పడుచున్నారు. ఈ దయనీయ పరిస్థితులలో రైతులకు - దిక్కుతోచక గ్రామీణ ప్రాంతాలనుండి పట్టణ ప్రాంతాలకు వలస పోవుచున్నారు. వీరు పట్టణ ప్రాంతాలలో కేంద్రీకృతం అయినందున సరియైన నివాస సౌకర్యం లేక, మంచినీరు, వైద్య ఆరోగ్య సదుపాయాలు లేక ఎన్నో అవస్థలు పడుతూ జీవనమును గడుపుచున్నారు. ఈ కారణాల వలన గ్రామాలను రైతులు వదలిపోవుటతో వ్యవసాయరంగం నిష్ఫలపై ఉత్పత్తులు తగ్గిపోయిన కారణంగా ధరలు పెరిగిపోతాయి. ఈ పరిస్థితులను సరిదిద్దుటకు కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ ధరల, వ్యయ కమీషనను నెలకొల్పినది.

**ప్ర. 2. భారత ప్రభుత్వం అవలంబించుచున్న వ్యవసాయ ధరల విధానాన్ని విమర్శనాత్మకంగా పరిశీలించుము.**

భారతదేశపు వ్యవసాయ ధరల విధానం యొక్క ముఖ్య ఉద్దేశ్యాలు క్రింది విధంగా నున్నవి. అవి:

(1) వ్యాపార నిబంధనలలో వ్యవసాయరంగం మరియు పారిశ్రామిక రంగం రెండూ కూడా నష్టపోకుండా చూచుట. వ్యవసాయేతర వస్తువుల ధరలకు సమంజసమైన విధంగా సంబంధమును నెలకొల్పవలెను.

(2) పెరిగిపోతున్న డిమాండ్ నకు అనుగుణంగా వ్యవసాయ ఉత్పత్తుల ఉత్పత్తిని పెంచుట.

(3) కనిష్ట, గరిష్ట ధరల స్థాయిల మధ్య ధరలు ఉండేటట్లు చర్యలు తీసు వినియోగదారుని శ్రేయస్సును, ఉత్పత్తి దారుని లాభములలో సంతులనం సాధించుట.

(4) వివిధ ఋతువుల ననుసరించి ధరలలో వచ్చే హెచ్చు తగ్గులను కనిష్ట సాయం తీసుకొనివచ్చుట.

(5) దేశంలోని వివిధ ప్రాంతాలలోని వ్యవసాయ వస్తువుల ధరలు సమన్వయమును చేకూర్చుట.

(6) ఆర్థికాభివృద్ధి ప్రక్రియలో ప్రభుత్వ వ్యయమును క్రమబద్ధీకరించే విధంగా ధరలలో స్థిరత్వమును సాధించుట.

(7) వ్యవసాయదారుల ఉత్పత్తులు, ఉత్పాదకాలకు మధ్య సరియైన ధరల సంబంధమును నెలకొల్పుట.

(8) దేశంలోని ప్రజలకు అవసరమైన ఆహారము, పరిశ్రమలకు అవసరమైన ముడి పదార్థముల ఉత్పత్తులను పెంచే విధంగా వ్యవసాయదారులను ప్రోత్సహించుట.

(9) వినియోగదారుల ఆహార నిల్వలను పెంచే విధంగా సరసమైన ధరలకు ఆహార పదార్థాలు లభించే విధంగా చూచుట.

**భారతదేశంలో వ్యవసాయ ధరల విధానము - ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలు :** ఆహార వస్తువుల కమిటి (1964) వ్యవసాయ వస్తువుల ధరల కమీషన్‌ను నియమించవలెనని సిఫార్సు చేసినది. ఈ సిఫార్సు ననుసరించి 1965 జనవరిలో ప్రభుత్వం వ్యవసాయ వస్తువుల ధరల కమీషన్‌ను నియమించినది. ఈ కమీషన్ పేరును 1985లో వ్యవసాయ వ్యయాలు మరియు ధరల కమీషన్ (Commission for Agricultural Costs and Prices) గా మార్చుట జరిగినది.

ఈ కమీషన్ వివిధ రకాల వ్యవసాయ వస్తువులకు కనీస మద్దతు ధరలు, సేకరణధరలు, విడుదల ధరలు (Issue Prices) నిర్ణయించి అమలుచేయాలని సిఫార్సు చేసినది. ఈ సిఫార్సు ననుసరించి భారత ప్రభుత్వం క్రింది చర్యలను తీసుకొన్నది. అవి:

**(A) ఆహార మండలాల ఏర్పాటు:** ఆహార ధాన్యాల ధరలలో స్థిరీకరణను సాధించడానికి 1964 ఆహార మండలాలు ఏర్పాటు చేయబడినవి. మొత్తం దేశాన్ని గోదుమకు సంబంధించి 8 మండలాలుగా విభజింపబడినవి. వరి ధాన్యం మండలాలను దక్షిణ భారతదేశంలో ఏర్పాటు చేయబడినవి. అయితే ఈ

విధానము విఫలమైనందున ప్రభుత్వం ప్రతి రాష్ట్రమును ఒక మండలంగా విభజించినది. ఈ విధానంలో ఒక రాష్ట్రంలో వివిధ ప్రాంతాల మధ్య ఆహార ధాన్యాలను తరలించుటలో ఎటువంటి నిబంధనలు లేవు. కానీ ఒక రాష్ట్రం నుండి మరొక రాష్ట్రానికి ఆహార ధాన్యాలను తరలించుటలో కొన్ని నిబంధనలు విధించబడినవి. ఈ విధానం ద్వారా ప్రభుత్వం ఆహార వస్తువుల మిగులు రాష్ట్రాల నుండి వీటిని సేకరించి అవి కొరతగా నున్న రాష్ట్రాలకు ప్రజా పంపిణీ విధానం ద్వారా అందించబడును.

**(B) కనీస మద్దతు ధరలను నిర్ణయించుట:** మార్కెట్ ధర తక్కువగా నున్నపుడు, ధరల తగ్గుదల కారణంగా వ్యవసాయదారులు నష్టపోయెదరు. కనుక ప్రభుత్వం ఒక కనీస మద్దతు ధరను ప్రకటించి రైతుల నుండి ఉత్పత్తులను కొనుగోలు చేయును. మార్కెట్ ధరకంటే మద్దతు ధర ఎక్కువగా నున్నపుడు మద్దతు ధరకు ప్రభుత్వాలు వ్యవసాయ ఉత్పత్తులను కొనుగోలు చేయును. ఈ విధానం రైతులకు రెండు విధములుగా తోడ్పడును. మొదటిది, ఉత్పత్తి దారుడు ఉత్పత్తి పెరిగినపుడు తక్కువ ధరకు విక్రయించవలయుననే మానసిక నిరుత్సాహానికి గురికాడు. రెండవది ఆధునిక సాంకేతిక పరిజ్ఞానమును వ్యవసాయరంగంలో ప్రవేశ పెట్టుటకు ప్రోత్సాహం కల్పించును. 1964 - 65 నుండి ఈ కనీస మద్దతు ధరలను గోధుమ, వరి, జొన్న, రాగులు, పప్పు ధాన్యాలు మొ||న ఆహార వస్తువులకు, ప్రత్తి, చెరకు, జనుము వంటి వాణిజ్య పంటలకు ప్రభుత్వం ఇచ్చుచున్నది. ఈ కనీస మద్దతు ధర 1964 - 65 నుండి క్రమంగా పెరుగుచున్నవి. ఈ మద్దతు ధర ఫలితంగా మార్కెట్ ధరలు ఒక నిర్ణీత కనిష్ట స్థాయికి మించి తగ్గవు.

**(C) సేకరణ. (Procurement) ధరలు:** సాధారణంగా సేకరణ ధరలు కనీస మద్దతు ధరలకంటే ఎక్కువగా నుండును. వీటిని లెవీ ధరలు (Levy prices) అని కూడా అందురు. నిర్ణీత ధరలకు, పెద్ద రైతులు, మిల్లర్ల నుండి మరియు ఇతర వ్యాపారుల నుండి ఆహార పదార్థాలను సేకరించే విధానమును సేకరణ ధరల విధానము అందురు. వినియోగదారుని విషయంలో ధరలలో స్థిరత్వమును సాధించుటే సేకరణ ధరల విధానపు లక్ష్యము. ఆహార ధాన్యాల సప్లయిలో కొరత ఏర్పడినపుడు ధరలు బాగా పెరుగుతాయి. అటువంటపుడు ప్రభుత్వం సేకరణ ధరల విధానం ద్వారా ఒక నిర్ణీత ధరకు ఆహార ధాన్యాలను సేకరించును ప్రభుత్వం ఈ విధానమును అనుసరించినపుడు వ్యాపారులు వారివద్ద నును ధాన్యంలో కొంత భాగమును నిర్ణయించిన ధరకు ప్రభుత్వానికి విక్రయించవలసి ఉండును. ఈ లెవీ విధానము ద్వారా సేకరించిన ధాన్యమును తక్కువ ఆదాయ వర్గాల వారికి ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా

తక్కువ ధరలకు పంపిణీ చేయబడును. అంతేగాక అవసరమైన సమయంలో విడుదల చేయుటకొరకు నిల్వ చేయుట కూడా జరుగును. 1965-66 నుండి ఈ సేకరణ ధరలలో క్రమంగా పెరుగుదల గోచరించుచున్నది.

**(D) విడుదల లేదా జారీ ధరలు (Issue Prices):** ప్రజా పంపిణీ వ్యవస్థకు ప్రభుత్వం విడుదల చేసే ధరలను విడుదల ధరలు అందురు. ప్రజా పంపిణీ వ్యవస్థలో చౌకధరల దుకాణాలు భాగంగా నుండును. ఈ దుకాణాల ద్వారా పంపిణీ అయ్యే నిత్యావసర వస్తువుల ధరలను ప్రభుత్వమే నిర్ణయించును. ఉదా॥ బియ్యం, గోధుమలు, వంటనూనెలు, పంచదార, పప్పులు మొ॥వి. చౌకధరల దుకాణాల సంఖ్య 1979లో 2.39 లక్షలుండగా 1994లో ఆ సంఖ్య 4-24 లక్షలకు పెరిగినది. FCI విడుదల ధరలకు, ఆర్థిక వ్యయానికి (Economic Cost) మధ్య ఉన్న భేదమే ప్రజా పంపిణీ వ్యవస్థలోని సబ్సిడీ. ఈ సబ్సిడీ 1980 - 81 లో 660 కోట్ల రూపాయలుండగా 1991- 92 లో 2850 కోట్ల రూపాయలకు 2004 - 105 లో 25,000 కోట్ల రూపాయలకు పెరిగినది.

**(E) బఫర్ నిల్వలు (Buffer Stocks) :** వ్యవసాయ వస్తువుల ధరలలో అస్థిరత్వమును తగ్గించుటకు ప్రభుత్వం పంట దిగుబడి ఎక్కువగా నున్న కాలంలో కొనుగోలు చేసి, నిల్వచేసి పంటల దిగుబడి తక్కువగా నున్నపుడు మార్కెట్ ధరకంటే తక్కువ ధరలకు వినియోగదారులకు విక్రయించవలయును. ఈ లక్ష్యాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం ఆహార ధాన్యాలను నిల్వచేసే విధానమును బఫర్ నిల్వలు అందురు. ఇటువంటి నిల్వలకు, ఋతు సంబంధ స్థిరత్వమును తగ్గించడానికి ప్రభుత్వం చేసే నిల్వలకు తేడా ఉన్నది. ఋతు సంబంధ అస్థిరత్వాలను తగ్గించుటకు చేసే నిల్వలు రెండు పంటల మధ్యకాలం వరకే పరిమితం అగును. కానీ బఫర్ నిల్వలు, ఆహార ధాన్యాలు ప్రతి సం॥రము ఇంచుమించు సమానంగా ఉండుటకు తోడ్పడును. జనవరి 2002 లో మనదేశంలో 58 మిలియన్ల టన్నుల మేరకు బఫర్ నిల్వలు ఉన్నాయి.

**(F) దిగుమతులు:** ధరలలో స్థిరత్వమును సాధించుటకు ఆహార ధాన్యాల దిగుమతులు గూడా ప్రముఖ పాత్ర వహించును. దేశంలో ఆహార ధాన్యాలకు కొరత ఏర్పడినపుడు, ప్రభుత్వం ఆహార ధాన్యాలను దిగుమతి చేసుకొని ధరల పెరుగుదలను అరికట్టును. అయితే 1965లో ప్రభుత్వం అమలుచేసిన నూతన వ్యవసాయక వ్యూహం మదేశంలో హరిత విప్లవానికి దారితీసి ఆహారధాన్యాల ఉత్పత్తులు పెరిగినవి. ఫలితంగా ఆహారధాన్యాల దిగుమతులు తగ్గినవి.

**వ్యవసాయ ధరల విధానం పై ప్రభుత్వ కృషి - వివిధ కమిటీలు :**

**(1) ఆహార ధాన్యాల పరిశీలనా కమిటి:** 1957లో అశోక్ మెహతా ఆధ్వర్యంలో ఆహారధాన్యాల పరిశీలన కమిటి (Food Grains Enquiry Committee) ని ప్రభుత్వం 1957లో నియమించినది. ఈ కమిటీ ఆహారధాన్యాల ధరల స్థిరీకరణ కొరకు విధానాలను, కార్యక్రమాల రూపకల్పనకు ధరల స్థిరీకరణ బోర్డును నెలకొల్పవలెనని సూచించినది.

**(2) ఫోర్డు ఫౌండేషన్ టీం, 1959:** వివిధ రకాల వ్యవసాయ ఉత్పత్తులకు విత్తనాలు నాటే ముందే కనిష్ట ధరను నిర్ణయించవలెనని, దాని నిర్వహణకు శాశ్వత వ్యవస్థను నెలకొల్పాలని ఈ టీం ప్రభుత్వానికి సూచించినది.

**(3) స్థిరమైన వ్యవసాయ ధరల ప్రమాణం (Criteria for fixed Agricultural Prices):** తక్కువ ధరలు, నష్టాల నుండి రైతులను కాపాడుట, బఫర్ నిల్వల నియంత్రణ, విక్రయం కాగల మిగులును పెంచుట దీని లక్ష్యములు. ఈ విషయంలో ఫోర్డు ఫౌండేషన్ టీం కూడా సలహాలనిచ్చును.

**(4) ఆహార ధాన్యాల ధరలపై ప్రొ - ఝా కమిటీ, 1964:** ఈ కమిటీని ఆగష్టు 1వ తేదీ 1964 లో నియమించినప్పటి నుండి వ్యవసాయ ధరల విధానంలో నూతన మార్పులు చోటు చేసుకున్నవని చెప్పవచ్చును. ఈ కమిటీ సలహా మేరకు కొన్ని రకముల వరి ధాన్యాలకు సరియైన ఉత్పత్తి ధరలను 1964-65 లో నిర్ణయించుట జరిగినది.

**(5) వ్యవసాయ ధరల కమీషన్, 1965:** ప్రొ॥ ఝా కమీషన్ నివేదిక ఆధారంగా ప్రభుత్వం 1965లో వ్యవసాయ ధరల కమీషన్‌ను నియమించినది. ఈ కమీషన్ వరి, గోదుమ, జొన్న, పప్పు ధాన్యాలు, చెరకు, నూనె గింజలు, ప్రతి. జనుము మొ॥న వాని ధరలను గూర్చి ప్రభుత్వానికి సలహానిచ్చును.

**(6) ఆహార ధాన్యాలలో ప్రభుత్వ వ్యాపారము:** అశోక్ మెహతా కమిటీ సూచనల మేరకు ఈ విధానమును ప్రభుత్వం ఏప్రియల్ 1959లో ప్రవేశపెట్టుట జరిగినది.

**(7) జాతీయ వ్యవసాయ కమీషన్:** 1970 లో క్రింది విషయాల అధ్యయనానికి ప్రభుత్వం జాతీయ వ్యవసాయ కమీషన్ నియమించబడినది. (a) వ్యవసాయ వస్తువుల ధరల విధానము (b) కీలక ఉత్పాదకాల సప్లయి మరియు ఋణ సహాయం (C) వివిధ వ్యాపార విధానాలలో ప్రభుత్వ పాలన

మొ॥వి. ఈ విషయాలపై నివేదికను సమర్పించుటకు M.L. దంత్ వాలా అధ్యక్షతన గల కమిటీని ప్రభుత్వం నియమించినది.

**(8) దంత్ వాలా కమిటీ, 1975:** ఈ కమిటీ క్రింద పేర్కొన్న ముఖ్య సలహాలను యిచ్చినది.

(a) వ్యవసాయ ఉత్పత్తులను పెంచుటకు, వ్యవసాయదారులకు గిట్టుబాటు ధరలను కల్పించవలెను.

(b) వ్యవసాయ ఉత్పత్తుల పెరుగుదల సాంకేతికాభివృద్ధి మరియు ఉత్పాదకాల లభ్యతపై ఆధారపడి ఉండును.

(c) ధరల తగ్గుదల నుండి రైతులను, ధరల పెరుగుదల నుండి వినియోగదారులను కాపాడే విధానమును పాటించవలెను.

(d) విలువలు, పంపిణీ విధానాల ద్వారా ఆహార ధాన్యాల కొరతను నివారించవలెను.

(e) రైతులకు కనీస ధరలను అందించవలెను. ఉత్పత్తి వ్యయాలను భరించే విధంగాను, సమంజసమైన లాభాలు రైతులు పొందే విధంగా ధరలను నిర్ణయించవలెను.

**ప్రభుత్వ వ్యవసాయ ధరల విధానము - విమర్శనాత్మక పరిశీలన :**

(1) వ్యవసాయ ధరల విధానం ద్వారా ధరల పెరుగుదలను అరికట్టాలనే ప్రభుత్వ ఆశయం నెరవేరలేదు. మద్దతు ధరలు, సేకరణ ధరలు, జారీ ధరలు కొన్ని వస్తువులకే పరిమితమైనది. ఈ విధానం ద్వారా సేకరించినది మొత్తం ఉత్పత్తిలో చాలా తక్కువ భాగం మాత్రమే. అంతేగాకుండా ప్రజాపంపిణీ వ్యవస్థ గ్రామీణ ప్రాంతాలలో సరియైన ప్రభావము చూపలేకపోయినది.

(2) ధరల స్థిరత్వము సాధించబడలేదు. వాతావరణంలో మార్పుల కారణంగా వ్యవసాయ వస్తువుల ధరలలో అస్థిరత్వం ఏర్పడుతూనే ఉన్నది.

(3) ప్రభుత్వ వ్యవసాయ ధరల విధానం ద్వారా ఎక్కువ ప్రయోజనం పొందినది. పెద్ద రైతులు మాత్రమే. ఎక్కువ సంఖ్యలో నున్న చిన్న రైతులకు లాభం జరగలేదు.

(4) ప్రజా పంపిణీ విధానంలోని లోపం కారణంగా ప్రజలకు ఏ వస్తువు అవసరమో ఆ వస్తువుల పంపిణీ ఎక్కువగా జరగలేదు. పేదవారిలో నిరు పేదలకు ప్రయోజనం చేకూరలేదు. -

(5) ప్రభుత్వ వ్యవసాయక ధరల విధానం ద్రవ్యోల్బణానికి కారణం అయినది. కనీస ధరలు, సేకరణ ధరలు క్రమంగా పెరుగుచున్నందున ధరలు కూడా పెరిగి పోతున్నవి.

(6) సేకరణ ధరల పెరుగుదల కారణంగా ఆహార ధాన్యాల ధరలు పెరిగి భూమిలేని వ్యవసాయ కార్మికులు వారికి సరిపోయినంత ఆహార ధాన్యాలను పండించుకోలేని చిన్న రైతులు నష్టపోయిరి.

(7) ఉత్పత్తి వ్యయాల ఆధారంగా సేకరణ ధరలు అన్ని రాష్ట్రాలలో ఒకే విధంగా ఉండవలెనని నిర్ణయించుట వలన తక్కువ వ్యయంతో ఎక్కువ ఉత్పత్తిని సాధించగల పంజాబ్ వంటి ధనిక రాష్ట్రాలకు బాగా ప్రయోజనం చేకూరినది.

(8) మద్దతు ధరలు, సేకరణ ధరల ప్రభావం వలన కొంత మేరకు మాత్రమే వ్యవసాయోత్పత్తులు పెరిగినవి. నూతన వంగడాలు, రసాయనిక ఎరువులు, వ్యవసాయ యాంత్రీకరణ, నీటిపారుదల సౌకర్యాల కల్పన వలన గూడా వ్యవసాయోత్పత్తులలో పెరుగుదల సంభవించును అనేది వాస్తవము.

పై విమర్శ లోపాలున్నంత మాత్రాన ప్రభుత్వ వ్యవసాయ ధరల విధానం వ్యవసాయదారులకు ప్రయోజనం చేకూర్చలేదని భావించరాదు. ప్రభుత్వ వ్యవసాయ ధరల విధానం వలన ఈ క్రింది ప్రయోజనాలు కూడా ఉన్నవి.

1) వ్యవసాయ ఉత్పత్తులకు నిర్ణయించిన సేకరణ, మద్దతు ధరల వలన వ్యవసాయేతర రంగాలతో పోల్చినపుడు వ్యాపార నిబంధనలు రైతులకు అనుకూలంగా ఉండి ఉత్పత్తి పెరుగుదలకు అవకాశం ఏర్పడినది.

(2) వ్యవసాయ ఉత్పత్తుల ధరలలో స్థిరత్వ సాధనకు తోడ్పడుట ద్వారా ఇతర వస్తువుల ధరలలో అస్థిరత్వమును అరికట్టుటకు ప్రభుత్వ వ్యవసాయ ధరల విధానము కొంత వరకు తోడ్పడినది.

(3) ప్రభుత్వ వ్యవసాయ ధరల విధానం వలన రైతుల ఆదాయాలు పెరిగి వ్యవసాయ రంగంలో పెట్టుబడులు పెరిగినవి. ఫలితంగా వ్యవసాయోత్పత్తి పెరిగి విక్రయం కాగల మిగులు పెరిగినది. తత్ఫలితంగా రైతుల ఆదాయం పెరిగి వారి జీవన ప్రమాణం పెరిగినది.

(4) ప్రభుత్వ ప్రజా పంపిణీ విధానం ద్వారా సబ్సిడీ ధరలకు నిత్యావసర వస్తువుల పంపిణీ జరిగి వినియోగదారుల అవసరాలు తీరినవి.

(5) వివిధ ప్రాంతాల వినియోగంలోని అసమానతలను తొలగించుటకు ప్రభుత్వ వ్యవసాయ ధరల విధానము తోడ్పడినది.

## ప్ర. 3. వ్యవసాయ వస్తు మార్కెటింగ్ ప్రభుత్వ పాత్రను వివరింపుము?

ఇటీవల కాలంలో వ్యవసాయ వస్తు మార్కెటింగ్ లో ప్రభుత్వాలు కీలకపాత్ర పోషిస్తాయి. రాష్ట్రంలో 330 మార్కెట్ కమిటీలు మరియు 906 ప్రకటిత మార్కెట్లు పని చేస్తున్నాయి. మార్కెట్ కమిటీలలో 11 మంది రైతులు, ముగ్గురు వ్యాపారస్థులు, స్థానిక సంస్థల నుండి, ప్రభుత్వ శాఖల నుండి నలుగురు ప్రతినిధులు మొత్తం 18 మంది సభ్యులు ఉంటారు. రైతు సభ్యుల నుండి ఒకరు అధ్యక్షుడుగా ఉండును. అందరిని ప్రభుత్వమే నియమిస్తుంది. ప్రతి మార్కెట్ కమిటీకి ఒక కార్యదర్శి ఉంటాడు. అతడే. కమిటీకి కార్యనిర్వాహణాధికారి. 1969 మార్కెట్ నిబంధనల ప్రకారం మార్కెట్ కమిటీ ఉద్యోగస్తులను మార్కెట్ కమిటీ/ మార్కెట్ సహచాలకుడు. ప్రభుత్వం నియమిస్తుంది.

మార్కెట్ కమిటీలను రాష్ట్రస్థాయి అధికారి, మార్కెట్ సంచాలకుడు పర్యవేక్షిస్తాడు, నియంత్రిస్తాడు. మార్కెటింగ్ కమిటీలు ప్రకటిత వ్యవసాయ ఉత్పత్తుల అమ్మకం కొనుగోలుపై 1% మూల్య నగదు పన్ను విధించి, వసూలు చేస్తుంది. దీన్ని కొనుగోలుదార్లు చెల్లించాలి. ఇది మార్కెట్ కమిటీ ఆదాయ వనరు. దీనిని మార్కెట్ వార్షిక ఆదాయంలో 10% మొత్తాన్ని కేంద్ర మార్కెట్ నిధి అనే నిధిలో జమ చేస్తాయి. ఇది వ్యవసాయ మార్కెటింగ్ సంచాలకుల ఆదీనంలో ఉంటుంది. దీనిని ప్రధానంగా మార్కెట్ కమిటీలకు ఋణాలు ఇవ్వడానికి ఉపయోగిస్తారు. ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కమిటీల ఆదాయం 1999 - 2000లో 163.34 కోట్లు ఉండగా, 2011-2012 సం|| 248.98 కోట్లుగా ఉన్నది.

ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కమిటీల వ్యయం - 1999 - 2000లో 57.47 కోట్లు ఉండగా 2005 - 2006లో 28.55 కోట్లుగా ఉన్నది. రాబడిలో ఎక్కువ భాగాన్ని మార్కెట్ యార్డుల నిర్మాణానికి, అభివృద్ధికి, రైతులకు - వ్యాపారులకు వసతుల కల్పనకు ఉపయోగించడం జరిగింది.

### మార్కెట్ కమిటీలు అమలు పరిచే పథకాలు-విధులు :

**1. రైతు బంధు పథకం:** తక్కువ ధర వద్ద తప్పనిసరి పరిస్థితిలో తమ ఉత్పత్తులను అమ్ముకోని నష్టపోవు రైతులను కాపాడుటకు మార్కెట్లు రైతుబంధు పథకాన్ని ప్రవేశపెట్టాయి.

**ముఖ్య లక్షణాలు :** (ఎ) తాకట్టు ఉంచిన ఉత్పత్తుల విలువలో 75% వరకు రుణం ఇవ్వడం జరుగుతుంది. అయితే గరిష్ట పరిమితి 50,000/-, (బి) రుణం తీసుకున్న నాటి నుండి 90 రోజులు వరకు రుణంపై వడ్డీ వసూలు చేయటం జరగదు. (సి) 91వ రోజు నుండి సాధారణ వడ్డీ వసూలు చేయటం జరుగుతుంది. (డి) ఈ పథకం క్రింద రుణాలు మంజూరు చేయుటకు బడ్జెట్ పరిమితులుండవు. (ఇ) తాకట్టు ఉంచిన ఉత్పత్తిని మార్కెట్ కమిటీ గిడ్డంగులలో నిల్వచేయాలి. ఒకవేళ మార్కెట్ గిడ్డంగులు ఖాళీకాకపోతే, కేంద్ర గిడ్డంగుల సంస్థ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ గిడ్డంగులలో నిల్వచేయవచ్చు.

రైతుబంధు పథకం క్రింద 1999-2000లో 14.91 కోట్ల రూపాయలను 5.521 మంది లబ్ధిదారులు ఋణాలను పొందినారు. 2009-2010లో 8.00 కోట్ల రూపాయలను 2,049 మంది ఋణాలు పొందారు.

**2. ఉత్పాదకాల అమ్మకాలు:** రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు పురుగు మందులను మార్కెట్ కమిటీలు మార్కెట్ యార్డులలోనే విక్రయించడానికి వారికి అనుమతినిచ్చింది. ఇది రైతులకు ఎంతో సౌకర్యంగా ఉంటుంది. 1999 - 2000 విక్రయించిన ఉత్పాదకకాల విలువ 33.06 కోట్లను 28,9951 లబ్ధిదారులు పొందినారు. 2003-2004 లో 22.10 కోట్లు 344.288. లబ్ది పొందారు.

**3. శీతల గిడ్డంగులు:** రాష్ట్రంలో శీతల గిడ్డంగుల నిర్మాణానికి ప్రవేటు ఉద్యమ దారులను ప్రోత్సహించటం కోసం 1999 జులై 1 నుండి ఆంధ్రప్రదేశ్ క్యాపిటల్ ఇంటెన్సివ్ సబ్సిడీ స్కీమ్ ఫర్ కోల్డ్ స్టోరేజస్ అని ఒక పథకం ప్రవేశపెట్టటం. ఒకొక్క శీతలగిడ్డంగికి 50 లక్షలు మించకుండా స్థిర మూలధన పెట్టుబడితో 25% వరకు సబ్సిడీ ఇవ్వడం జరుగుతుంది. ఈ పథకం క్రింది 2007 వరకు 12 జిల్లాలలో 39 శీతల గిడ్డంగుల నిర్మాణానికి సహాయం అందించటం జరిగింది.

**4. నాణ్యత - శ్రేణీకరణ:** వ్యవసాయ ఉత్పత్తుల నాణ్యత ప్రమాణాలను నిర్ధారిస్తూ అగ్మార్క్ సర్టిఫికెట్ ఇవ్వబడుతుంది. నాణ్యతను పరిశీలించి శ్రేణీకరించడానికి మార్కెటింగ్ శాఖ రాష్ట్రంలో 5 ప్రయోగశాలలు

ఏర్పాటు చేసింది. ఇవి గుంటూరులో చీఫ్ కమిస్ట్ పర్యవేక్షణలో పనిచేస్తాయి. రాష్ట్రంలోని క్రింది ప్రదేశాలలో పనిచేస్తున్నాయి.

(ఎ) గుంటూరు, (బి) విజయవాడ, (సి) ప్రొద్దుటూరు, (డి) హైదరాబాదు.

**5. భూసార పరీక్ష ప్రయోగశాలలు:** రాష్ట్రంలోని వివిధ మార్కెట్ యార్డులలో 55 భూసార పరీక్ష ప్రయోగశాలలు పనిచేస్తున్నాయి. వీటిని రెవిన్యూ డివిజన్ కేంద్రాలలో నెలకొల్పడం జరుగుతుంది. వీటిలో 52 వివిధ వ్యవసాయ మార్కెటింగ్ కమిటీల్లో వ్యవసాయశాఖ సిబ్బదితో నిర్వహిస్తున్నారు. ఈ పరీక్షలకోసం రసాయనాల మీద అయ్యే వ్యయాన్ని మార్కెట్ కమిటీలు భరిస్తున్నాయి.

**6. డాట్ కేంద్రాలు:** వ్యవసాయానికి సంబంధించిన శాస్త్రీయ, సాంకేతిక విజ్ఞానాన్ని రైతులకు అందించే లక్ష్యంతో ఆచార్య N.G. రంగా వ్యవసాయ విశ్వ విద్యాలయం సహకారంతో వ్యవసాయ మార్కెట్ కమిటీ జిల్లా కేంద్రాలలో District Agricultural Advisory and transfer for technology (DAATT) కేంద్రాలు నిర్వహింపబడుతున్నాయి. ఒక్క హైదరాబాదు తప్ప మిగిలిన 22 జిల్లా కేంద్రాలలో ఇవి పనిచేస్తున్నాయి.

**7. మార్కెట్ చొరవలు:** మార్కెట్ ఉత్పత్తులు అధికంగా పేరుకుపోయి ధరపడిపోయినప్పుడు ప్రభుత్వం సూచనలు తీసుకుని రైతులను ఆదుకోవటం జరుగుతూ ఉంటుంది. అయితే మార్కెట్ కమిటీలే ప్రత్యక్షంగా ఈ విధమైన చొరవ తీసుకోలేవు. అందువల్ల అలాంటి పరిస్థితిలో రైతుల ప్రయోజనాలు కాపాడుటకు వ్యవసాయ మార్కెట్ శాఖ ఎ.పి మార్కెట్ ఫెండ్ ఎ.పి ఆయిల్ ఫెడ్, ఎ.పి టుబాకో గ్రోయర్స్ యూనియన్ జిల్లా కలెక్టర్లకు నిధులు సమకూరుస్తుంది. మిరప, టమాటో, పొగాకు, ఉల్లిపాయలు మొదలైన వస్తువుల మార్కెట్లలో వ్యవసాయ మార్కెటింగ్ శాఖ, ఈ చొరవ తీసుకోవటం జరుగుతుంది.

**8. ఇతర శాఖలకు సహాయం:** రైతులకు మార్కెటింగ్ ప్రయోజనాలు సమకూరే విధంగా కార్యక్రమాలు చేపట్టడానికి ఇతర ప్రభుత్వ శాఖలకు వ్యవసాయ మార్కెటింగ్ శాఖ నిధులు సమకూరుస్తుంది. గ్రామీణ లింక్ రోడ్ల నిర్మాణంకు నీరు - మీరు కార్యక్రమం ద్వారా నీటి సంరక్షణకు, రైతులకు రుణాల మాఫీ మొదలైన కార్యక్రమాలకు ఈ శాఖ నుంచి ఇతర శాఖలకు నిధులు కేటాయించటం జరుగుతుంది. అదే విధంగా వ్యవసాయం, పశు సంవర్ధక శాఖలకు, ఫిషరీష్, హార్టీకల్చర్ శాఖలకు అవస్థాపన నిర్మాణానికి రైతుల సబ్సిడీ కోసం నిధులు అందించటం జరుగుతుంది.

**9. శిక్షణ కార్యక్రమాలు:** ఏఏ పంటలు వేయాలి ఎరువులు, పురుగుమందులు ఏ విధంగా వాడాలి, దాన్యం సురక్షితంగా ఎలా నిల్వచేయాలి మొదలైన అనేక అంశాల మీద రైతులకు శిక్షణ ఇచ్చే కార్యక్రమం కూడా మార్కెట్ కమిటీలు నిర్వహిస్తాయి. ఇందుకోసం వ్యవసాయశాఖ ఉద్యానవన శాఖ, వ్యవసాయ విశ్వవిద్యాలయం మొ॥ వాటి సహాయం తీసుకోవటం జరుగుతుంది. ఇప్పటి వరకు 6.50 లక్షల రైతులకు శిక్షణ ఇవ్వడం జరుగుతుంది.

**10. కంప్యూటరీకరణ:** 324 మార్కెట్ యార్డులు కంప్యూటరీకరించారు. వివిధ మార్కెట్లలో విక్రయానికి చేర్చిన వస్తువు ధరలకు సంబంధించిన సమాచారం నెట్ వర్క్ ద్వారా తెలియచేయటం జరుగుతుంది. 50 మార్కెట్ యార్డుల్లో దృశ్య, ప్రదర్శన వ్యవస్థ ఏర్పాటు చేయటం జరిగింది. దీనిని ఉపయోగించి , రోజు రైతుల ప్రయోజనం కోసం అన్ని ప్రధాన వస్తువుల ధరలు ప్రదర్శించబడతాయి.

**11. రైతు బజార్లు:** ఉత్పత్తిదారులు, వినియోగదారుల ప్రయోజనాలు కాపాడటానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రైతు బజార్లు నెలకొల్పింది.

ఎ) రైతులకు, వినియోగదారులకు ఒక కామన్ మార్కెట్ల ప్రదేశాన్ని ఏర్పాటు చేయటం.

బి) రైతుకు, వినియోగదారుకు సరైన ధర చేకూరటం.

సి)దళారీలను, దోపిడీని నివారించటం..

d) మార్కెట్ నమాచార వ్యవస్థను ఏర్పాటు చేయటం.

(ఇ) మార్కెట్ వ్యవస్థలో రైతుకు, వినియోగదారుకు పాలుపంచుకునే అవకాశం ఇవ్వడం.

(ఎఫ్) కూరగాయల పెంపకానికి సంబంధించిన విస్తరణ కార్యక్రమాలు నిర్వహించడం.

**వ్యవసాయ మార్కెట్ల - అభివృద్ధి :**

1) రాష్ట్రంలో వ్యవసాయ మార్కెట్ల అభివృద్ధి, ఆధునికీకరణ కోసం వ్యవసాయ మార్కెట్ శాఖ కృషి చేస్తుంది.

2)164.54 కోట్ల వ్యయంలో 37 మార్కెట్లు ఆధునికీకరించారు. 25% సబ్సిడీ పథకం ఇందుకోసం ఉపయోగించటమైంది. టెక్నాలజీ విషన్ ఆల్ వాటర్ సహాయంతో రూ. 54.46 కోట్ల

వ్యయంతో 25 కొత్త పత్తి మార్కెట్ యార్డులను అభివృద్ధి చేయడం జరిగింది. వ్యయంలో కేంద్ర ప్రభుత్వం వాటా 60%.

3) వ్యవసాయ మార్కెట్ కమిటీల వాటా 40%.

4) జూట్ టెక్నాలజీ మిషన్ సహకారంతో 12 జూట్ మార్కెట్లు అభివృద్ధి చేయబడ్డాయి.

5) RIDF నిధుల సహాయంతో 18.91 కోట్ల ప్రభుత్వ గ్రాంటుతో 36 గ్రామీణ మార్కెట్లను అభివృద్ధి చేయటం జరిగింది.

6) కేంద్ర ప్రభుత్వ పథకం క్రింద Hyderabad, Tirupathi, Vijayawadaలో టర్మినల్ మార్కెట్లు అభివృద్ధి చేయటం,

7) జాతీయ హార్టీకల్చర్ మిషన్ సహాయంతో 20 పండ్ల, కూరగాయల మార్కెట్లు

20 రైతుబజార్లు అభివృద్ధి చేయడం జరిగింది.

8) 2011-12లో రూ. 2293 కోట్ల వ్యయంతో ఆ మార్కెట్లు ఆధునీకరించారు. ఉత్తరాంధ్ర కోస్తా జిల్లాల్లో ఒక జూట్ మిల్లు బలోపేతం చేయబడుతుంది. పండ్లు, కూరగాయల విక్రయాల కోసం హైదరాబాద్, విశాఖపట్నం, తిరుపతి, గుంటూరు, టెర్మినల్ మార్కెట్ ప్రతిపాదించటం జరిగింది.

**ప్ర. 4. మార్కెట్ సామర్థ్యాన్ని ప్రభావితం చేసే వివిధ ఏజెన్సీలను మరియు వాటి ప్రభావాన్ని గూర్చి వివరించండి.**

వ్యవసాయ మార్కెటింగ్ అనేది క్షేత్రస్థాయిలో ఏ వస్తువులను అమ్మకానికి ఉత్పత్తి చేయాలనే నిర్ణయంతో ప్రారంభమై, వివిధ దశలను వాటి అంతిమ వినియోగదారునికి వస్తువు చేరే వరకు ఉంటుంది. ఈ మొత్తం ప్రక్రియ పంటకు ముందు అనేక సాంకేతిక, ఆర్థిక, వాతావరణ సంబంధమైన అవరోధాలను దాటుకుంటూ వస్తుంది. పంట తర్వాత అసెంబ్లింగ్, గ్రేడింగ్, గిడ్డంగి, రవాణా మరియు పంపిణీ దశలను దాటుతుంది. రైతుకు గిట్టుబాటు ధరను అందించటం ఇచ్చట ప్రధానమైన ప్రక్రియ. నిరక్షరాస్యుడైన, ఐకమత్యం తక్కువగా ఉన్న రైతును దళారులు, ఇతరులు మార్కెట్లో మోసం చేస్తున్నారు. వాస్తవానికి మార్కెటింగ్ స్వరూపం ఉత్పత్తిదారులకు, వినియోగదారులకు తృప్తి కరమైన ధరలను అందించినప్పుడు మాత్రమే ఉత్తమ సామర్థ్యంతో పని చేస్తోందని చెప్పవచ్చు. ఈ మార్కెటింగ్

సామర్థ్యాన్ని పెంపొందింపచేయడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం వివిధ ఏజెన్సీలను ఏర్పాటు చేశాయి. వాటిలో ప్రధానమైనవి FCI, టొబాకో బోర్డు, కాటన్ కార్పోరేషన్, మార్క్ ఫెడ్, ఎ.పి. ఆగ్రో మొదలైనవి.

### 1. పొగాకు బోర్డు (Tobacco Board) :

పొగాకు భారతదేశంలో పెరిగిన ముఖ్యమైన వాణిజ్య పంట. ఇది 800 మిలియన్ కిలోల Annual వార్షిక ఉత్పత్తితో ప్రపంచంలో మూడవ స్థానంలో ఉంది. పెరిగిన వివిధ రకాలైన పొగాకు, దేశం పొగాకు, బార్లీ బీడి, రసికా మరియు నమలడం పొగాకు ముఖ్యమైనవి. భారతదేశం పొగాకు ఉత్పత్తి మరియు ఎగుమతులలో మూడవ స్థానంలో ఉంది, బ్రెజిల్ మరియు USA మొదటి రెండు స్థానాలలో ఉన్నాయి. పొగాకు మరియు పొగాకు ఉత్పత్తులకు ఎక్సైజ్ సుంకం ద్వారా జాతీయ ఖజానాకు సుమారు 20,000 కోట్లు సంపాదించి, మరియు ప్రతి సంవత్సరం విదేశీ ఎక్స్చేంజ్ ల్లో 5000 కోట్ల రూపాయలు ఆర్జిస్తాయి.

**పొగాకు బోర్డు కార్యకలాపాలు :** ఉత్పత్తిని క్రమబద్ధీకరించే అవసరాన్ని గుర్తిస్తూ, పంపిణీ మరియు డిమాండ్లలో విదేశీ మార్కెటింగ్ మరియు నియంత్రణ పునరావృత సందర్భాల్లో ప్రోత్సహించడం, ఇది మార్కెట్ సమస్యలకు దారితీసింది. పొగాకు బోర్డు చట్టం 1975 ప్రకారం భారత ప్రభుత్వం పొగాకు ఎగుమతుల స్థానంలో పొగాకు బోర్డుని స్థాపించింది. ప్రమోషన్ కౌన్సిల్. ఈ బోర్డు 1-1-1976 నుండి - ఉనికిలోకి వచ్చింది. మరియు దీని ప్రధాన కార్యాలయాన్ని గుంటూరులో, ఆంధ్రప్రదేశ్ లో ప్రారంభించింది. పొగాకు బోర్డు చట్టం దేశంలో పొగాకు పరిశ్రమ యొక్క ప్రణాళికా అభివృద్ధి లక్ష్యం. పరిశ్రమ యొక్క ప్రోత్సాహక చర్యలో చెప్పిన బోర్డు యొక్క వివిధ కార్యకర్తలు ఈ క్రింది విధంగా ఉంటాయి.

1. భారతదేశంలో మరియ బోర్డులో డిమాండుకు సంబంధించి virginia పొగాకు ఉత్పత్తి మరియ నివారణను నియంత్రిస్తుంది.

2. వర్జీనియా పొగాకు మార్కెట్ నిరంతర పర్యవేక్షణ, భారతదేశం మరియు విదేశాలలో మరియు రైతులకు సరసమైన మరియు శాయశక్తులా ధర కల్పించి, వస్తువుల ధరలలో విస్తృత హెచ్చు తగ్గులను తగ్గించడం.

3. భారతీయ వర్జీనియా పొగాకు మరియు దాని ఉత్పత్తుల కోసం ప్రస్తుత అంతర్జాతీయ మార్కెట్లను కొనసాగించడం, మెరుగుపర్చడం, కొత్త మార్కెట్లు అభివృద్ధి చేయడం మరియు బ్రద్దలయిన బ్రాండ్ పేర్లతో సమూహం మార్కెటింగ్ తో సహా వస్తువులకు డిమాండు విక్రయాల వ్యూహాలను ప్రదర్శించడం.

4. వర్జీనియా పొగాకు అమ్మకందారులచే వేలం ప్లాన్లు ఏర్పాటు చేయడం మరియు వేలం ప్లాట్ఫారమ్ల వద్ద వేలందారుడు వలె ఏర్పాటు చేయవచ్చు లేదా నమోదు చేయబడుతుంది.

5. ఎగుమతిదారుల మధ్య అనారోగ్యకరమైన పోటీని నివారించే దృష్టితో కేంద్ర ప్రభుత్వానికి కనీస ధరలు ఎగుమతి చేసే వర్జీనియా పొగాకు కోసం నిర్ణయించబడతాయి.

6. వర్జీనియా పొగాకు మార్కెటింగ్ యొక్క ఇతర అంశాలను భారతదేశంలో మరియు వర్జీనియా పొగాకు ఎగుమతుల పై తయారీదారులు, డీలర్స్ మరియు దేశం యొక్క ప్రయోజనాలకు సంబంధించింది.

7.వర్జీనియా పొగాకు మరియు పొగాకు ఉత్పత్తుల తయారీదారులు మరియు ఇతరులకు సంబంధించిన వ్యాపారులకు, డీలర్స్ మరియు ఎగుమతిదారులకు ఉపయోగపడే సమాచారాన్ని ప్రచారం చేయడం.

8. సాగుచేస్తున్న వారి నుండి వర్జీనియా పొగాకు కొనుగోలు చేస్తున్నప్పుడు రైతులకు ప్రయోజనాలు కాపాడటానికి మరియు భారతదేశంలో లేదా విదేశాలలో దీనిని పారవేసేందుకు సరైనదిగా పరిగణించినప్పుడు తగ్గినదిగా భావిస్తారు.

9. సాగుచేసే వారి స్థాయిలో పొగాకు శ్రేణీకరణను ప్రోత్సహిస్తుంది.

10. పొగాకు పరిశ్రమ ప్రోత్సహించటానికి శాస్త్రీయ, సాంకేతిక మరియు ఆర్థిక పరిశోధనలను ప్రోత్సహించడం జరుగుతుంది.

## 2. భారత ఆహార సంస్థ (FCI):

ఇది భారతదేశంలో అతి పెద్ద కార్పోరేషన్లో ఒకటి మరియు ఆసియాలో అతి పెద్ద సరఫరా గొలుసు నిర్వహణ (ప్రపంచంలో రెండోది). ఇది 5 మండల కార్యాలయాలు మరియు 24 ప్రాంతీయ

కార్యాలయాల ద్వారా నడుస్తుంది. ప్రతి సంవత్సరం భారతదేశ ఆహార సంస్థ దేశంలో గోధుమ ఉత్పత్తిలో దాదాపు 15 నుండి 20 శాతం మరియు వరి ఉత్పత్తిలో 12 నుండి 15 శాతం భారత ప్రభుత్వం ప్రకటించిన రేటులో రైతుల నుండి కొనుగోళ్ళు చేయబడతాయి. ఈ రేటును MSP (కనీస మద్దతు ధర)గా పిలుస్తారు. వాల్యూమ్ పరంగా సేకరణకు ఎటువంటి పరిమితి లేదు, FCI (భారతదేశం యొక్క ఆహారసంస్థ) ద్వారా సేకరించిన ఏ పరిమాణంలోనైనా స్టాక్ సంతృప్తి ప్రశ్నలు (ఫెయిర్ యావరేజ్ క్వాలిటీ) ఆహార పాలసీల యొక్క లక్ష్యాలను నెరవేర్చడానికి ఆహార సంస్థ చట్టం 1964లో ఏర్పాటు చేయబడింది. దేశం యొక్క సంవత్సరాల సేవలో సంక్షోభ నిర్వహణ అంకృత ఆహార భద్రతను ఒక స్థిరమైన భద్రతా వ్యవస్థగా మార్చడంలో భారతదేశ విజయంలో కీలక పాత్ర పోషించింది.

## FCI లక్ష్యాలు :

(1) రైతు యొక్క చెల్లింపు ధరలను అందించడానికి,

(2) సమంజసమైన ధరలకు, ప్రత్యేకంగా సమాజంలోని దుర్భరమైన విభాగానికి ఆహారధాన్యాలను అందుబాటులో ఉంచడానికి,

(3) ఆహార భద్రతకు బఫర్ నిల్వలను నిర్వహించడం.

4) స్థిర ధరల కోసం మార్కెట్లో జోక్యం చేసుకోవడం.

భారతదేశ ఆహార సంస్థ రైతుల నుండి బియ్యం మరియు గోధుమలు సేకరించి వాటిని వరి కొనుగోలు కేంద్రాలు/మిల్లులెవీ/కస్టమ్ మిల్లింగ్ లాంటి మార్గాల్లో వాటిని డిపోలో నిల్వ చేస్తుంది. FCI ఆహార నిల్వ డిపోలు మరియు బఫర్ నిల్వ కాంప్లెస్టు మరియు ప్రైవేట్ ఈక్విటీ గొడౌన్ వంటి అనేక రకాల డిపోలను నిర్వహిస్తుంది మరియు ఆధునిక నిల్వ సౌకర్యాలైన సీతల గిడ్డంగి సదుపాయం ఉత్తర్ ప్రదేశ్ లోని హపూర్ ప్రాంతంలో మరియు తమిళనాడులోని ఎలాపూర్ లో అమలు చేస్తారు. ఈ నిల్వలు భారతదేశం అంతటా రవాణా చేయబడి మరియు రేషన్ కార్డ్ హోల్డర్స్ వినియోగం కోసం ప్రజాపంపిణీ వ్యవస్థ (PDS) క్రింద మరింత పంపిణీ కోసం భారతదేశ ప్రభుత్వం ప్రకటించిన రేట్లు వద్ద రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదన జారీ చేస్తుంది. (FCI తనకు తాను నేరుగా PDS క్రింద ఏ విధమైన స్టాక్ ని పంపిణీ చేయదు మరియు దాని డిపోల నుండి స్టాక్ యొక్క నిష్క్రమనలో కార్యకలాపాలు ముగిస్తాయి). అంతర్గత వ్యయంతో పాటుగా కొనుగోలు ధర మరియు విక్రయధరల మధ్య వ్యత్యాసం ఆహార సబ్సిడీ రూపంలో

కేంద్ర ప్రభుత్వం తిరిగి చెల్లిస్తుంది. ప్రస్తుతం వార్షిక సబ్సిడీ సుమారు 10 బిలియన్ డాలర్లు. FCI నిర్ణయాధికార అధికారం కాదు. అది కనీస మద్దతు ధరలు, దిగుమతుల లేదా ఎగుమతుల గురించి ఏ విధమైన నిర్ణయం తీసుకోదు. ఇది వినియోగదారుల వ్యవహారాల మంత్రిత్వశాఖ ఆహార మరియు ప్రజా పంపిణీ మరియు వ్యవసాయ మంత్రిత్వ శాఖ చేసిన నిర్ణయాలు అమలు చేస్తుంది. భారతదేశ ఆహార సంస్థ ఇటీవలే 2015-2016 కాలానికి చెందిన వివిధ ప్రాంతాల్లో పప్పుదాన్యాల సేకరణకు ఉద్దేశించినది. మరియు పప్పుదాన్యాలు మార్కెట్ రేటులో సేకరించబడతాయి. ఇది సాంప్రదాయ కనీస మద్దతు ధర ఆధారిత సేకరణ వ్యవస్థ నుండి పదునైన విఛలనం.

**3. ఆంధ్రప్రదేశ్ సహకార మార్కెటింగ్ ఫెడరేషన్ (Markfed):** జాతీయ స్థాయిలో భారత జాతీయ వ్యవసాయ మార్కెటింగ్ సమాఖ్య సహకార వ్యవసాయ మార్కెటింగ్ కు శిఖరం వంటిది. ఆంధ్రప్రదేశ్ లో రాష్ట్ర సహకార మార్కెటింగ్ ఫెడరేషన్ లిమిటెడ్ ఈ బాధ్యతను చేపట్టినది. దీనిని 1957లో నెలకొల్పారు. దీని ప్రధాన లక్ష్యం రైతులకు, పంటలకు సరైన ధర రాబట్టటం, రైతుల, మార్కెటింగ్ అవసరాలు తీర్చడం, వీరికి వ్యవసాయ, ఉత్పాదకాలు సమకూర్చటం మొ||వి. ఈ లక్ష్యాల సాధనకు రసాయన ఎరువులు, పురుగు మందులు, క్రిమి, కీటక మందును రైతులకు అందించడం, గోడౌనుల నిర్మాణం మరియు సహకార సంఘాల ద్వారా వ్యవసాయ ఉత్పత్తులను స్వీకరించడం చేస్తుంది.

**మార్క్ ఫెడ్ లక్ష్యాలు:**

1. జిప్సమ్, ఎరువులు, విత్తనాలు వంటి ఉత్పాదితములు అందించుట.
2. రైతులకు మద్దతు ధర వచ్చేట్లు చూచుట.
3. ఉత్పత్తుల సేకరణకు, సప్లయ్ మరియు పంపిణీలకు ప్రభుత్వ ఏజెంట్లుగా వ్యవహరించడం మరియు input సప్లయ్ కు మోడల్ ఏజెంట్లుగా ఉండటం.
4. గిడ్డంగుల ఏర్పాటు మరియు నిర్వహణ.
5. వ్యవసాయ ఉత్పత్తుల వ్యాపార నిర్వహణ చేయడం,
6. వ్యవసాయ ఆధార పరిశ్రమలను ప్రోత్సహించడం,
7. వినియోగదారులకు మేలైన ఉత్పత్తులను అందించడం.

ఈ ఫెడెరైస్ పరిధిలో రాష్ట్రంలో 13 జిల్లాలలో సహకార మార్కెటింగ్ సంఘాలు పనిచేస్తున్నాయి. గ్రామ స్థాయిలో 1192 ప్రాథమిక సహకార సంఘాలలో 1475 లకల మంది సభ్యులుగా ఉన్నారు. సుమారు 72 వేల మిలియన్ టన్నుల సామర్థ్యంతో 62 గిడ్డంగులు నిర్వహింపబడుతున్నాయి. దీని పార్టీ నందు 7 గురు డైరెక్టర్లు, 5 ప్రభుత్వ నామినీలు ఉంటాయి.

ఎరువుల డిమాండ్ మరియు సప్లయ్ ల మధ్యగల అంతరాన్ని తగ్గించడానికి ప్రైవేటు వ్యాపారుల దోపిడి నుండి రైతులను రక్షించడానికి ప్రభుత్వం దీనిని మేడల్ ఏజెన్సీగా నియమించింది. ఇది ఎరువులను స్వీకరించి రైతులకు అందిస్తుంది. అదే విధంగా జింక్ సల్ఫేటన్ను సబ్సిడీ పథకం ద్వారా రైతులకు అందిస్తుంది. రాష్ట్రంలో రైతుకు మేలైన విత్తనాలు అందించే బాధ్యతను ప్రభుత్వం దీనికి అప్పగించినది. మొక్కజొన్న, వరి, వేరుశెనగ, శెనగ, విత్తనాలను సప్లయ్ చేస్తుంది. రైతులనుండి మొక్కజొన్న, పెసలు, మినుములు, మిరపకాయ, ప్రత్తి, జీడిపప్పు వంటి ఉత్పత్తులను సేకరిస్తుంది..

## 4. ఆంధ్రప్రదేశ్ AGRO:

నేషనల్ అగ్రికల్చరల్ పాలసీతో సంబంధంలో, A.P.S AGRO ఇండస్ట్రీస్ కార్పోరేషన్ లిమిటెడ్ 15.03.1968న INCORPORATATED అయ్యింది. 31.10.1979న దీని పేరు మరల AP STATE AGRO INDUSTRIES DEVELOPMENT CORPORATION LIMITED గా మార్చబడింది.

### ఉద్దేశాలు :

1. వ్యవస్థాపక భూమి అభివృద్ధి ద్వారా Barren ల్యాండ్లను మార్చడానికి మరియు వ్యవసాయ విధానాలకు అనుకూలమైన వాటిని తయారుచేయడం.

2 భూమి ఉపరితలం నుండి తప్పించుకోవటానికి ఏర్పడిన బండ్ల ద్వారా మెరుగైన గెట్స్ గెటో ల్యాండ్స్.

3. ఇరిగేషన్ టాంక్లు, ఆక్వాకల్చర్ కోసం పెండ్స్, డ్యాన్స్ టన్నుల డీ-సైలింగ్, కనాల్స్.

4 నీటి ఉపరితల ఉపరితలంపై వాటర్షెడ్స్ అభివృద్ధి,

5 ప్రయత్నాల కోసం భూమిని తయారుచేయడం.

6. దిగుమతి, ఎగుమతి యంత్రాలు.

7. Agro Based Industries Promote.

8. పోర్టర్షిప్/  జాయింట్ వెంచర్లో ప్రవేశించడానికి,

9. మెరుగైన వ్యవసాయ యంత్రాలు మరియ అగ్రికల్చరల్ ఇంపాక్షలను

అందించడం, సమర్థవంతంగా అభివృద్ధి చేయటానికి మరియు కల్పించే ఖర్చును తగ్గించడం, వాటిని దిగుమతి చేసుకోవడం ద్వారా తప్పనిసరిగా,

10. Sand క్లియరెన్స్ కోసం మెషిన్రీని అందించడం ద్వారా ప్రకృతి శారీరక కదలికల విషయంలో రైతులకు నమ్మకం క్యాస్టింగ్ మొదలగునవి.

11. వ్యవసాయ సంస్థలు మరియు పరిశోధనా సంస్థల ద్వారా కొత్త అమలు మరియు యంత్రాల యొక్క బహుళ పద్ధతి చర్యలు.

కృత్రిమ సమయములో AT CORPORATION DRILING TUBE OF ACTIVITY OF THE PRIVILEGLY TREATED WAS ON FARMERS అదనపు IRRIGATION సదుపాయాలను కల్పించడానికి .WELLS, పరిసర కార్పోరేషన్ పూర్తయింది. 150 ల్యాండ్ డెవలప్మెంట్ కోసం BULLDOZERS.

1975లో, DRILLING ACTIVITY కొత్తగా ఏర్పడిన AP రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలనే అభివృద్ధికి మరియు CORPORATION భూమి అభివృద్ధి కార్యక్రమంలో

అదనంగా 1975 సంవత్సరం పొటాషియర్లు మరియు శస్త్రచికిత్సల వంటి AGRO CHEMICALS TRADING CORPORATION INCERT IN CORPORATION SETTING TWO PLANTS KUMMAM AND KURNOOL AT PLACIDE FORMULATIONS OF MANUFACTURE.

*CORPORATION మంచినీటిని తయారుచేయుటకు PLANT అమర్చుట ద్వారా ఆహార ప్రాసెసింగ్ వ్యాపారానికి ముందుగా తయారు చేయబడింది మరియు BRAND NAME 300 APRASA S BOW APSARASA, CUDDAPA జిల్లాలో ANANTHARAJU PET.

## 5. కాటన్ కార్పోరేషన్ (Cotton Corporation):

కాటన్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ అనేది ఒక భారత ప్రభు ఏజెన్సీ పత్తి సేకరణ, వర్తకము మరియు ఎగుమతులకు సంబంధిం: లావాదేవీలను నిర్వహిస్తుంది. దీనిని 1970వ సం||లో ముంబాయి ప్రధాన కేంద్రంగా ఏర్పాటు చేశారు.

(1) కాటన్ కార్పోరేషన్లు కనీస మద్దతు ధరల క్రియను ప్రభుత్వ ఏజెంట్ ద్వారా వ్యవహరిస్తూ గిట్టుబాటు ధరలకే రైతులకు సహాయం చేస్తూ రైతులు అమ్మకాలలో ఉన్న లోటులను నివారిస్తుంది.

(2) కపాస్ కొనుగోలుపై 10 రోజులలో రైతులకు 100 శాతం చెల్లింపులు చేస్తుంది. ఆ

(3) దేశంలో మరియు అంతర్జాతీయంగా అనగా ఎగుమతులకు సంబంధించిన వాణిజ్య కార్యకలాపాల పోటీ అనేది పత్తి మార్కెట్లో వారి తెగింపుపై ఇతర రంగాలైన పత్తి వాటిపై ఆధారపడి ఉంటుంది.

(4) ఈ కార్పోరేషన్ అభివృద్ధి కార్యక్రమాలను విస్తృతమైన పథకాల ద్వారా పత్తి ఉత్పత్తిని మరియు వాటి నాణ్యతలకు పెంచుతాయి. వీటి పథకాలు గ్రామదత్త పథకాలు, మేలురక విత్తనాల పంపిణీ మరియు మేలైన పురుగుమందులు సమీకృత పెస్ట్ నిర్వాహణ పథకము, రైతులకు క్షేత్రస్థాయి శిక్షణను నిర్వహించడం, సాంప్రదాయేతర ప్రాంతాలలో పత్తి సాగును అభివృద్ధి పరచడం మొదలగున్నవి.

(5) సాధారణ కార్పోరేషన్ మిల్లు ఖాతాదారులకు గిడ్డంగి సౌకర్యాలను కల్పిస్తూ వాటిని నిర్వహించడానికి ఆధునిక గోడౌన్ కాంప్లెక్స్ లను Kalan boli (Navi mumbai) వంటి ప్రదేశాలలో ఏర్పాటు చేశాయి.

(6) ఈ కార్పొరేషన్ పత్తి పరిజ్ఞాన మిషన్ అయినటువంటి మినిమిషన్ III మరియు IVల నిర్వహించే ఏజెంట్ గా వ్యవహరిస్తుంది. వీటి లక్ష్యాలు - మార్కెటింగ్ అవస్థాపనా సౌకర్యాలను పెంపొందించడం, ఆధునిక / పరిజ్ఞానాన్ని శ్రేణీకరిస్తూ ప్రస్తుతం దేశంలో ఉన్న జిన్నింగ్ మరియు ప్రెసింగ్ కార్యాగారాలలో పత్తి నాణ్యతను పెంపొందించేవిగా ఉంటాయి.

**కాటన్ కార్పోరేషన్ సేవలు:** కాటన్ కార్పోరేషన్లు అందించే సేవలు క్రింది. విధంగా ఉంటాయి.

**1. కొనుగోలుదారులకు (అంటే) వస్త్ర పరిశ్రమ వినియోగదారులు:** ఈ కార్పోరేషన్లు వస్త్ర పరిశ్రమ వినియోగదారునికి క్వాలిటీ పత్తిని ప్రైవేటు రంగంలో ఉన్న మిల్లులకు అమ్ముతుంది. వీటితో పాటు పెద్ద

వస్త్ర పరిశ్రమ సమూహాలకు, ఎగుమతి చేసే యూనిట్లకు, సంస్థాగత రంగాలలో ఉన్న మిల్లులకు, రాష్ట్ర వస్త్ర కార్పోరేషన్, దేశ వస్త్ర కార్పోరేషన్ మరియు సహకార రంగాల ద్వారా నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్పోరేషన్లను అంతకు ముందే ఆధారపడదగినవిగా మరియు పత్తి క్వాలిటీని పెంచే రెగ్యులర్ సప్లయర్‌గాను దేశ మార్కెట్ మరియు అంతర్జాతీయ మార్కెట్లో నిలకడగా ఉండే వినియోగ వస్త్ర పరిశ్రమగా స్థాపించబడ్డాయి.

**2. పత్తి సాగులో దేశానికి సేవలు అందజేస్తుంది:** పత్తి సాగులోని ఉత్పత్తులను సేకరించి క్రమబద్ధమైన మార్కెట్లు వద్దకు బహిరంగ వేలం క్రింద తీసుకువచ్చి సేవలను అందజేస్తాయి. కార్పోరేషన్ ఈ ప్రక్రియలో కనీస మద్దతు ధరల కార్యములకు ఈ కార్పోరేషన్ పత్తిసాగులోని మొత్తం ఉత్పత్తిని సేకరించి Kapassకి అమ్మడం ద్వారా అమ్మకాలలో ఉన్న ఇబ్బందులను నివారించవచ్చు మరియు గిట్టుబాటు ధరలకు నిర్ధారించడం జరుగుతుంది. వారికి పత్తి సాగును ఎక్కువగా చేయాలని ఆసక్తిని కలుగజేస్తుంది.

**3. పత్తి మార్కెటింగ్/వస్త్ర పరిశ్రమలో ఉన్న సాధారణ ప్రజలకు ఉపయోగపడుతుంది:** ఈ కార్పోరేషన్లు పత్తికి సంబంధించిన దత్తాంశమును/ సమాచారాన్ని సేకరించి దీని ఆధారంగా పరిశోధనలు జరిపే వారికి తగు ముద్రిత సమాచారాన్ని అందిస్తుంది. అంతేకాక పత్తి మరియు సంబంధిత అంశాన్ని గూర్చి పరిశోధనా వ్యాసాలను ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంచుతుంది.

పైన వివరించిన సంస్థాపరమైన ఏజెన్సీల వలన రైతుకు కొంతమేర గిట్టుబాటు ధర లభిస్తోంది. అయితే ఇవి అన్ని వ్యవసాయ వస్తువులకు విస్తృతం చేయకపోవడం వలన ఆయా వస్తు ఉత్పత్తిదారులు నష్టపోవుతున్నారు. మార్కెట్ అసమతుల్యాలు, తగు సమాచారం లభ్యం కాకపోవడం, మార్కెట్లో అస్థిరత్వాలు, మార్కెట్ అవస్థాపనా సౌకర్యలు లభ్యంకాకపోవడం వంటి సమస్యలు మార్కెట్ సామర్థ్యాన్ని సంకుచితం చేస్తున్నాయి.

## SHORT ANSWER QUESTIONS

### ప్ర. 1. వ్యవసాయ మార్కెటింగ్ పై ప్రభుత్వ విధానాన్ని వివరింపుము.

స్వాతంత్ర్యానంతరం భారత ప్రభుత్వం వ్యవసాయ మార్కెటింగ్ వ్యవస్థను పటిష్టం చేయుటకు ఎన్నో చర్యలు తీసుకొన్నది. ఆచర్య లేవనగా :

(A) క్రమబద్ధమైన మార్కెట్ల పనితీరును పటిష్టపరచుట.

(B) వ్యవసాయ ఉత్పత్తుల గ్రేడింగ్ ను, నాణ్యతను అభివృద్ధి పరచుటకు చర్యలు తీసుకొనుట,

(C) సరియైన తూనికలు, కొలతలను ఉపయోగించే విధంగా చూచుట,

(D) వ్యవసాయ ఉత్పత్తులను శాస్త్రీయ నిల్వ చేయుటకు గిడ్డంగి సౌకర్యాలను కల్పించుట,

(E) తాజా మార్కెట్ సమాచారమును రైతులకు అందించుట,

(F) ప్రభుత్వం వ్యవసాయ ఉత్పత్తుల ధరలను నిర్ణయించి, కొనుగోలు చేయుట.

(G) మార్కెటింగ్ పై నిఘా డైరెక్టరేట్‌ను ఏర్పాటు చేయుట.

పై చర్యలు భారతదేశంలో వ్యవసాయ మార్కెటింగ్ వ్యవస్థను పటిష్టం చేయుటకు తోడ్పడతాయి.

**ప్ర. 2. వ్యవసాయ మార్కెటింగ్ లో ఆంధ్రప్రదేశ్ సహకార మార్కెటింగ్ ఫెడరేషన్ (Markfed) పాత్ర వివరించండి?**

జాతీయ స్థాయిలో భారత జాతీయ వ్యవసాయ మార్కెటింగ్ సమాఖ్య సహకార వ్యవసాయ మార్కెటింగ్ కు శిఖరం వంటిది. ఆంధ్రప్రదేశ్ లో రాష్ట్ర సహకార మార్కెటింగ్ ఫెడరేషన్ లిమిటి ఈ బాధ్యతను చేపట్టినది. దీనిని 1957లో నెలకొల్పారు. దీని ప్రధాన లక్ష్యం రైతులకు, పంటలకు సరైన ధర రాబట్టటం, రైతుల, మార్కెటింగ్ అవసరాలు తీర్చడం, వీరికి వ్యవసాయ, ఉత్పాదకాలు సమకూర్చటం మొ||నవి. ఈ లక్ష్యాల సాధనకు రసాయన ఎరువులు, పురుగు మందులు, క్రిమి, కీటక మందును రైతులకు అందించడం, గోడౌనుల నిర్మాణం మరియు సహకార సంఘాల ద్వారా వ్యవసాయ ఉత్పత్తులను స్వీకరించడం చేస్తుంది.

**మార్క్ ఫెడ్ లక్ష్యాలు :**

1. జిప్సమ్, ఎరువులు, విత్తనాలు వంటి ఉత్పాదితములు అందించుట.

2 రైతులకు మద్దతు ధర వచ్చేట్లు చూచుట.

3. ఉత్పత్తుల సేకరణకు, సప్లయ్ మరియు పంపిణీలకు ప్రభుత్వ ఏజెంట్లుగా వ్యవహరించడం మరియు input సప్లయ్ కు మోడల్ ఏజెంట్లుగా ఉండటం.

4 గిడ్డంగుల ఏర్పాటు మరియు నిర్వహణ.

5. వ్యవసాయ ఉత్పత్తుల వ్యాపార నిర్వహణ చేయడం.

6. వ్యవసాయ ఆధార పరిశ్రమలను ప్రోత్సహించడం.

7. వినియోగదారులకు మేలైన ఉత్పత్తులను అందించడం.

ఈ ఫెడరైస్ పరిధిలో రాష్ట్రంలో 13 జిల్లాలలో సహకార మార్కెటింగ్ సంఘాలు పనిచేస్తున్నాయి. గ్రామ స్థాయిలో 1192 ప్రాథమిక సహకార సంఘాలలో 1475 లక్షల మంది సభ్యులుగా ఉన్నారు. సుమారు 72 వేల మిలియన్ టన్నుల సామర్థ్యంతో 62 గిడ్డంగులు నిర్వహింపబడుతున్నాయి. దీని పార్టీ నందు 7 గురు డైరెక్టర్లు, 5 ప్రభుత్వ నామినీలు ఉంటాయి.

ఎరువుల డిమాండ్ మరియు సప్లయ్ మధ్యగల అంతరాన్ని తగ్గించడానికి ప్రైవేటు వ్యాపారుల దోపిడి నుండి రైతులను రక్షించడానికి ప్రభుత్వం దీనిని మేడల్ ఏజెన్సీగా నియమించింది. ఇది ఎరువులను స్వీకరించి రైతులకు అందిస్తుంది. అదే విధంగా జింక్ సల్ ఫైటన్ను సబ్సిడీ పథకం ద్వారా రైతులకు అందిస్తుంది. రాష్ట్రంలో రైతుకు మేలైన విత్తనాలు అందించే బాధ్యతను ప్రభుత్వం దీనికి అప్పగించినది. మొక్కజొన్న, వరి, వేరుశెనగ, శెనగ, విత్తనాలను సప్లయ్ చేస్తుంది. రైతులనుండి మొక్కజొన్న, పెసలు, మినుములు, మిరపకాయ, ప్రత్తి, జీడిపప్పు వంటి ఉత్పత్తులను సేకరిస్తుంది.

**ప్ర. 3. కాటన్కార్పోరేషన్ (Cotton Corporation),**

ఒక భారత ప్రభుత్వం లకు సంబంధించిన కాటన్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ అనేది ఒక ఏజెన్సీ పత్తి సేకరణ, వర్తకము మరియు ఎగుమతులకు సం లావాదేవీలను నిర్వహిస్తుంది. దీనిని 1970వ సం||లో ముంబాయి ప్రధాన ఆ ఏర్పాటు చేశారు.

1) కాటన్ కార్పోరేషన్లు కనీస మద్దతు ధరల క్రియను ప్రభుత్వ ఏజ, ద్వారా వ్యవహరిస్తూ గిట్టుబాటు ధరలకే రైతులకు సహాయం చేస్తూ అమ్మకాలలో ఉన్న లోటులను నివారిస్తుంది.

(2) కపాస్ కొనుగోలు పై 10 రోజులలో రైతులకు 100 శాతం చెల్లింపులు చేస్తుంది.

(3) దేశంలో మరియు అంతర్జాతీయంగా అనగా ఎగుమతులకు సంబంధించిన వాణిజ్య కార్యకలాపాల పోటీ అనేది పత్తి మార్కెట్లో వారి తెగింపుపై (ఇతర రంగాలైన పత్తి వాటిపై ఆధారపడి ఉంటుంది.

(4) ఈ కార్పోరేషన్ అభివృద్ధి కార్యక్రమాలను విస్తృతమైన పథకాల ద్వారా పత్తి ఉత్పత్తిని మరియు వాటి నాణ్యతలకు పెంచుతాయి. వీటి పథకాలు గ్రామదత్త పథకాలు, మేలురక విత్తనాల పంపిణీ మరియు మేలైన పురుగుమందులు సమీకృత పెస్ట్ నిర్వాహణ పథకము, రైతులకు క్షేత్రస్థాయి శిక్షణను నిర్వహించడం, సాంప్రదాయేతర ప్రాంతాలలో పత్తి సాగును అభివృద్ధి పరచడం మొదలగున్నవి.

(5) సాధారణ కార్పోరేషన్ మిల్లు ఖాతాదారులకు గిడ్డంగి సౌకర్యాలను కల్పిస్తూ వాటిని నిర్వహించడానికి ఆధునిక గోడౌన్ కాంప్లెక్స్ ను Kalan boli (Navi mumbai) వంటి ప్రదేశాలలో ఏర్పాటు చేశాయి.

(6) ఈ కార్పోరేషన్ పత్తి పరిజ్ఞాన మిషన్ అయినటువంటి మినిమిషన్ III మరియు IVల నిర్వహించే ఏజెంట్ గా వ్యవహరిస్తుంది. వీటి లక్ష్యాలు - మార్కెటింగ్ అవస్థాపనా సౌకర్యాలను పెంపొందించడం, ఆధునిక పరిజ్ఞానాన్ని శ్రేణీకరిస్తూ ప్రస్తుతం దేశంలో ఉన్న జిన్నింగ్ మరియు ప్రెసింగ్ కార్యాగారాలలో పత్తి నాణ్యతను పెంపొందించేవిగా ఉంటాయి.

**కాటన్ కార్పోరేషన్ సేవలు :**

కాటన్ కార్పోరేషన్లు అందించే సేవలు క్రింది విధంగా ఉంటాయి.

**1. కొనుగోలుదారులకు (అంటే) వస్త్ర పరిశ్రమ వినియోగదారులు:** ఈ కార్పోరేషన్లు వస్త్ర పరిశ్రమ వినియోగదారునికి క్వాలిటీ పత్తిని ప్రైవేటు రంగంలో ఉన్న మిల్లులకు అమ్ముతుంది. వీటితో పాటు పెద్ద వస్త్ర పరిశ్రమ సమూహాలకు, ఎగుమతి చేసే యూనిట్లకు, సంస్థాగత రంగాలలో ఉన్న మిల్లులకు, రాష్ట్ర వస్త్ర కార్పోరేషన్, దేశ వస్త్ర కార్పోరేషన్ మరియు సహకార రంగాల ద్వారా నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్పోరేషన్లను అంతకు ముందే ఆధారపడదగినవిగా మరియు పత్తి క్వాలిటీని పెంచే రెగ్యులర్ సప్లయర్ గాను దేశ మార్కెట్ మరియు అంతర్జాతీయ మార్కెట్లో నిలకడగా ఉండే వినియోగ వస్త్ర పరిశ్రమగా స్థాపించబడ్డాయి.

**2. పత్తి సాగులో దేశానికి సేవలు అందజేస్తుంది.:** పత్తి సాగులోని ఉత్పత్తులను సేకరించి క్రమబద్ధమైన మార్కెట్లు వద్దకు బహిరంగ వేలం క్రింద తీసుకువచ్చి సేవలను అందజేస్తాయి. కార్పోరేషన్ ఈ ప్రక్రియలో కనీస మద్దతు ధరల కార్యములకు ఈ కార్పోరేషన్ పత్తి సాగులోని మొత్తం ఉత్పత్తిని సేకరించి Kapassకి అమ్మడం ద్వారా అమ్మకాలలో ఉన్న ఇబ్బందులను నివారించవచ్చు మరియు గిట్టుబాటు ధరలకు నిర్ధారించడం జరుగుతుంది. వారికి పత్తి సాగును ఎక్కువగా చేయాలని ఆసక్తిని కలుగజేస్తుంది.

**3. పత్తి మార్కెటింగ్/వస్త్ర పరిశ్రమలో ఉన్న సాధారణ ప్రజలకు ఉపయోగపడుతుంది:** ఈ కార్పోరేషన్లు పత్తికి సంబంధించిన దత్తాంశమును/ సమాచారానికి సేకరించి దీని ఆధారంగా పరిశోధనలు జరిపే వారికి తగు ముద్రిత సమాచారాన్ని అందిస్తుంది. అంతేకాక పత్తి మరియు సంబంధిత అంశాన్ని గూర్చి పరిశోధనా వ్యాసాలను ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంచుతుంది.

**ప్ర.4. పొగాకు బోర్డు (Tobacco Board).**

పొగాకు భారతదేశంలో పెరిగిన ముఖ్యమైన వాణిజ్య పంట. ఇది 800 మిలియన్ కిలోల Annual వార్షిక ఉత్పత్తితో ప్రపంచంలో మూడవ స్థానంలో ఉంది. పెరిగిన వివిధ రకాలైన పొగాకు, దేశం పొగాకు, బార్లీ బీడి, రషీకా మరియు నమలడం పొగాకు ముఖ్యమైనవి. భారతదేశం పొగాకు ఉత్పత్తి మరి ఎగుమతులలో మూడవ స్థానంలో ఉంది, బ్రెజిల్ మరియు USA మొదటి రెండు స్థానాలలో ఉన్నాయి. పొగాకు మరియు పొగాకు ఉత్పత్తులకు ఎకెట్ సుంకం ద్వారా జాతీయ ఖజానాకు సుమారు 20,000 కోట్లు సంపాదించి, మరియు ప్రతి సంవత్సరం విదేశీ ఎక్స్చేంజ్ ల్లో 5000 కోట్ల రూపాయలు ఆర్జిస్తాయి. **పొగాకు బోర్డు కార్యకలాపాలు :**

ఉత్పత్తిని క్రమబద్ధీకరించే అవసరాన్ని గుర్తిస్తూ, పంపిణీ మరియు డిమాండ్లలో విదేశీ మార్కెటింగ్ మరియు నియంత్రణ పునరావృత సందర్భాలో ప్రోత్సహించడం, ఇది మార్కెట్ సమస్యలకు దారితీసింది. పొగాకు బోర్డు చట్టం 1975 ప్రకారం భారత ప్రభుత్వం పొగాకు ఎగుమతుల స్థానంలో పొగాకు బోరుని స్థాపించింది. ప్రమోషన్ కౌన్సిల్. ఈ బోర్డు 1-1-1976 నుండి ఉనికిలోకి వచ్చింది. మరియు దీని ప్రధాన కార్యాలయాన్ని గుంటూరులో, ఆంధ్రప్రదేశ్ లో ప్రారంభించింది. పొగాకు బోర్డు

చట్టం దేశంలో పొగాకు పరిశ్రమ యొక్క ప్రణాళికా అభివృద్ధి లక్ష్యం. పరిశ్రమ యొక్క ప్రోత్సాహక చర్యలో చెప్పిన బోర్డు యొక్క వివిధ కార్యకర్తలు ఈ క్రింది విధంగా ఉంటాయి.

1. భారతదేశంలో మరియ బోర్డులో డిమాండుకు సంబంధించి virginia పొగాకు ఉత్పత్తి మరియ నివారణను నియంత్రిస్తుంది.

2. వర్జీనియా పొగాకు మార్కెట్ నిరంతర పర్యవేక్షణ, భారతదేశం మరియు విదేశాలలో మరియు రైతులకు సరసమైన మరియు శాయశక్తులా ధర కల్పించి, వస్తువుల ధరలలో విస్తృత హెచ్చు తగ్గులను తగ్గించడం.

3. భారతీయ వర్జీనియా పొగాకు మరియు దాని ఉత్పత్తుల కోసం ప్రస్తుత అంతర్జాతీయ మార్కెట్లను కొనసాగించడం, మెరుగుపర్చడం, కొత్త మార్కెట్లు అభివృద్ధి చేయడం మరియు బ్రద్దలయిన బ్రాండ్ పేర్లతో సమూహం మార్కెటింగ్ సహా వస్తువులకు డిమాండు విక్రయాల వ్యూహాలను ప్రదర్శించడం.

4. వర్జీనియా పొగాకు అమ్మకందారులచే వేలం ప్లాట్స్ రమ్ల ఏర్పాటు చేయడం మరియు వేలం ప్లామ్ల వద్ద వేలందారుడు వలె ఏర్పాటు చేయవచ్చు లేదా నమోదు చేయబడుతుంది.

5. ఎగుమతిదారుల మధ్య అనారోగ్యకరమైన పోటీని నివారించే దృష్టితో కేంద్ర ప్రభుత్వానికి కనీస ధరలు ఎగుమతి చేసే వర్జీనియా పొగాకు కోసం నిర్ణయించబడతాయి.

6. వర్జీనియా పొగాకు మార్కెటింగ్ యొక్క ఇతర అంశాలను భారతదేశంలో మరియు వర్జీనియా పొగాకు ఎగుమతుల పై తయారీదారులు, డీలర్స్ మరియు దేశం యొక్క ప్రయోజనాలకు సంబంధించింది.

7. వర్జీనియా పొగాకు మరియు పొగాకు ఉత్పత్తుల తయారీదారులు మరియు ఇతరులకు సంబంధించిన వ్యాపారులకు, డీలర్స్ మరియు ఎగుమతిదారులకు ఉపయోగపడే సమాచారాన్ని ప్రచారం చేయడం.

8. సాగుచేస్తున్న వారి నుండి వర్జీనియా పొగాకు కొనుగోలు చేస్తున్నప్పుడు రైతులకు ప్రయోజనాలు కాపాడటానికి మరియు భారతదేశంలో లేదా విదేశాలలో దీనిని పారవేసేందుకు సరైనదిగా పరిగణించినప్పుడు తగ్గినదిగా భావిస్తారు.

9. సాగుచేసే వారి స్థాయిలో పొగాకు శ్రేణీకరణను ప్రోత్సహిస్తుంది.

10. పొగాకు పరిశ్రమ ప్రోత్సహించటానికి శాస్త్రీయ, సాంకేతిక మరియు ఆర్థిక పరిశోధనలను ప్రోత్సహించడం జరుగుతుంది.

**ప్ర. 5. భారత ఆహార సంస్థ (FCI).**

ఇది భారతదేశంలో అతి పెద్ద కార్పోరేషన్లో ఒకటి మరియు ఆసియాలో అతి పెద్ద సరఫరా గొలుసు నిర్వహణ (ప్రపంచంలో రెండోది). ఇది 5 మండల కార్యాలయాలు మరియు 24 ప్రాంతీయ కార్యాలయాల ద్వారా నడుస్తుంది. ప్రతి సంవత్సరం భారతదేశ ఆహార సంస్థ దేశంలో గోధుమ ఉత్పత్తిలో దాదాపు 15 నుండి 20 శాతం మరియు వరి ఉత్పత్తిలో 12 నుండి 15 శాతం భారత ప్రభుత్వం ప్రకటించిన రేటులో రైతుల నుండి కొనుగోళ్ళు చేయబడతాయి. ఈ రేటును MSP (కనీస మద్దతు ధర)గా పిలుస్తారు. వాల్యూమ్ పరంగా సేకరణకు ఎటువంటి పరిమితి లేదు, FCI (భారతదేశం యొక్క ఆహారసంస్థ) ద్వారా సేకరించిన ఏ పరిమాణంలోనైనా స్టాక్ సంతృప్తి ప్రశ్నలు (ఫెయిర్ యావరేజ్ క్వాలిటీ) ఆహార పాలసీల యొక్క లక్ష్యాలను నెరవేర్చడానికి ఆహార సంస్థ చట్టం 1964లో ఏర్పాటు చేయబడింది. దేశం యొక్క 50 సంవత్సరాల సేవలో FCI సంకోచం కేంద్రీకృత ఆహార భద్రతను ఒక స్థిరమైన భద్రతా వ్యవస్థగా మార్చడంలో భారతదే విజయంలో కీలక పాత్ర పోషించింది.

**FCI లక్ష్యాలు:**

(1) రైతు యొక్క చెల్లింపు ధరలను అందించడానికి,

(2) సమంజసమైన ధరలకు, ప్రత్యేకంగా సమాజంలోని దురురు విభాగానికి ఆహారధాన్యాలను అందుబాటులో ఉంచడానికి..

(3) ఆహార భద్రతకు బఫర్ నిల్వలను నిర్వహించడం.

(4) స్థిర ధరల కోసం మార్కెట్లో జోక్యం చేసుకోవడం.

భారతదేశ ఆహార సంస్థ రైతుల నుండి బియ్యం మరియు గోధుమలు సేకరించి వాటిని వరి కొనుగోలు కేంద్రాలు/మిల్లులెవీ/కస్టమ్ మిల్లింగ్ లాంటి మార్గాల్లో వాటిని డిపోలో నిల్వ చేస్తుంది. FCI ఆహార నిల్వ డిపోలు మరియు బఫర్ నిల్వ కాంప్లర్లు మరియు ప్రైవేట్ ఈక్విటీ గొడౌస్ వంటి అనేక

రకాల డిపోలను నిర్వహిస్తుంది. మరియు ఆధునిక నిల్వ సౌకర్యాలైన సీతల గిడ్డంగి సదుపాయం ఉత్తర్ ప్రదేశ్ లోని హపూర్ ప్రాంతంలో మరియు తమిళనాడులోని ఎలాపూర్ లో అమలు చేస్తారు. ఈ నిల్వలు భారతదేశం అంతటా రవాణా చేయబడి మరియు రేషన్ కార్డ్ హోల్డర్స్ వినియోగం కోసం ప్రజాపంపిణీ వ్యవస్థ (PDS) క్రింద మరింత పంపిణీ కోసం భారతదేశ ప్రభుత్వం ప్రకటించిన రేట్లు వద్ద రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదన జారీ చేస్తుంది. (FCI తనకు తాను నేరుగా PDS క్రింద ఏ విధమైన స్టాక్ ని పంపిణీ చేయదు మరియు దాని డిపోల నుండి స్టాక్ యొక్క నిష్క్రమనలో కార్యకలాపాలు ముగిస్తాయి). అంతర్గత వ్యయంతో పాటుగా కొనుగోలు ధర మరియు విక్రయధరల మధ్య వ్యత్యాసం ఆహార సబ్సిడీ రూపంలో కేంద్ర ప్రభుత్వం తిరిగి చెల్లిస్తుంది. ప్రస్తుతం వార్షిక సబ్సిడీ సుమారు 10 బిలియన్ డాలర్లు. FCI నిర్ణయాధికార అధికారం కాదు. అది కనీస మద్దతు ధరలు, దిగుమతుల లేదా ఎగుమతుల గురించి ఏ విధమైన నిర్ణయం తీసుకోదు. ఇది వినియోగదారుల వ్యవహారాల మంత్రిత్వశాఖ ఆహార మరియు ప్రజా పంపిణీ మరియు వ్యవసాయ మంత్రిత్వ శాఖ చేసిన నిర్ణయాలు అమలుచేస్తుంది. భారతదేశ ఆహార సంస్థ ఇటీవలే 2015-2016 కాలానికి చెందిన వివిధ ప్రాంతాల్లో పప్పుదాన్యాల సేకరణకు ఉదేశించినది మరియు పప్పుదాన్యాలు మార్కెట్ రేటులో సేకరించబడతాయి. ఇది సాంప్రదాయ కనీస మద్దతు ధర ఆధారిత సేకరణ వ్యవస్థ నుండి పదునైన విఛలనం.

## ప్ర. 6. ఆంధ్రప్రదేశ్ AGRO.

నేషనల్ అగ్రికల్చరల్ పాలసీతో సంబంధంలో, A.P.S AGRO ఇండస్ట్రీస్ కార్పోరేషన్ లిమిటెడ్ 15.03.1968న INCORPORATATED అయింది. 31.10.1979న దీని పేరు మరల AP STATE AGRO INDUSTRIES DEVELOPMENT CORPORATION LIMITED గా మార్చబడింది.

### ఉద్దేశాలు:

1. వ్యవస్థాపక భూమి అభివృద్ధి ద్వారా Barren ల్యాండ్లను మార్చడానికి మరియు వ్యవసాయ విధానాలకు అనుకూలమైన వాటిని తయారుచేయడం.

2 భూమి ఉపరితలం నుండి తప్పించుకోవటానికి ఏర్పడిన బండ్ల ద్వారా మెరుగైన గెట్స్ గెటో ల్యాండ్స్.

3. ఇరిగేషన్ టాంక్లు, ఆక్వాకల్చర్ కోసం పెండ్స్, డ్యాన్స్ టన్నుల డీ-సైలింగ్, కనాల్స్.

4. నీటి ఉపరితల ఉపరితలంపై వాటరైడ్స్ అభివృద్ధి.

5. ప్రయత్నాల కోసం భూమిని తయారుచేయడం.

6. దిగుమతి, ఎగుమతి యంత్రాలు.

7. Agro Based Industries Promote.

8. పోర్టర్షిప్ జాయింట్ వెంచర్లో ప్రవేశించడానికి. .

9. మెరుగైన వ్యవసాయ యంత్రాలు మరియ అగ్రికల్చరల్ ఇంపాక్టలను అందించడం, సమర్థవంతంగా అభివృద్ధి చేయటానికి మరియు కల్పించే ఖర్చును తగ్గించడం, వాటిని దిగుమతి చేసుకోవడం ద్వారా తప్పనిసరిగా.

10. Sand క్లియరెన్స్ కోసం మెషినరీని అందించడం ద్వారా ప్రకృతి శారీరక కదలికల విషయంలో రైతులకు నమ్మకం క్యాస్టింగ్ మొదలగునవి.

11. వ్యవసాయ సంస్థలు మరియు పరిశోధనా సంస్థల ద్వారా కొత్త అమలు మరియు యంత్రాల యొక్క బహుళ పద్ధతి చర్యలు. .

యవసాయ ఉత్పత్తి మార్కెటింగ్

కృత్రిమ సమయములో AT CORPORATION DRILIM ACTIVITY OF THE PRIVILEGLY TREATED WAS ON అదనపు IRRIGATION సదుపాయాలను కల్పించడానికి WEL కార్పోరేషన్ పూర్తయింది. 150 ల్యాండ్ డెవలప్ మెంట్ కోసం BULL DOTS.

1975లో, DRILLING ACTIVITY కొత్తగా ఏర్పడిన AP, అభివృద్ధి చేయాలనే అభివృద్ధికి మరియు CORPORATION భూమి కార్యక్రమంలో

అదనంగా 1975 సంవత్సరం పొటాషియర్లు మరియు శస్త్రచికితలు, AGRO CHEMICALS TRADING CORPORATION INCERT CORPORATION SETTING TWO PLANTS KUMMAM AND KURNOOL AT PLACIDE FORMULATIONS OF MANUFACTURE

CORPORATION మంచినీటిని తయారుచేయుటకు PLANT అమరుడు ద్వారా ఆహార ప్రాసెసింగ్ వ్యాపారానికి ముందుగా తయారు చేయబడింది మరియు BRAND NAME (800 APRASA 3000W APSARASA, CUDDAPA జిల్లాలో ANANTHARAJU PET.

## ప్ర. 7. వ్యవసాయ ధరల కమీషన్.

ఆహార వస్తువుల కమిటి (1964) వ్యవసాయ వస్తువుల ధరల కమీషన్ ను నియమించవలెనని సిఫార్సు చేసినది. ఈ సిఫార్సు ననుసరించి 1965 జనవరిలో ప్రభుత్వం వ్యవసాయ వస్తువుల ధరల కమీషన్‌ను నియమించినది. ఈ కమీషన్ పేరును 1985లో వ్యవసాయ వ్యయాలు మరియు ధరల కమీషన్ (Commission for Agricultural Costs and Prices) గా మార్చుట జరిగినది.

ఈ కమీషన్ వివిధ రకాల వ్యవసాయ వస్తువులకు కనీస మద్దతు ధరలు, సేకరణధరలు, విడుదల ధరలు (Issue Prices) నిర్ణయించి అమలు చేయాలని సిఫార్సు చేసినది. ఈ సిఫార్సు ననుసరించి భారత ప్రభుత్వం క్రింది చర్యలను తీసుకొన్నది. అవి :

**(i) ఆహార మండలాల ఏర్పాటు :** ఆహార ధాన్యాల ధరలలో స్థిరీకరణను సాధించడానికి 1964లో ఆహార మండలాలు ఏర్పాటు చేయబడినవి.

**(ii) కనీస మద్దతు ధరలను నిర్ణయించుట :** మార్కెట్ ధర తక్కువగా నున్నపుడు, ధరల తగ్గుదల కారణంగా వ్యవసాయదారులు నష్టపోయెదరు. కనుక ప్రభుత్వం ఒక కనీస మద్దతు ధరను ప్రకటించి రైతుల నుండి ఉత్పత్తులను కొనుగోలు చేయును. మార్కెట్ ధరకంటే మద్దతు ధర ఎక్కువగా నున్నపుడు మద్దతు ధరకు ప్రభుత్వాలు వ్యవసాయ ఉత్పత్తులను కొనుగోలు చేయును.

**(iii) సేకరణ (Procurement) ధరలు :** సాధారణంగా, సేకరణ ధరలు కనీస మద్దతు ధరలకంటే ఎక్కువగా నుండును. వీటిని లెవీ ధరలు (Levy prices) అని కూడా అందురు. నిర్ణీత ధరలకు, పెద్ద రైతులు, మిల్లర్ల నుండి మరియు ఇతర వ్యాపారుల నుండి ఆహార పదార్థాలను సేకరించే విధానమును సేకరణ ధరల విధానము అందురు.

**(iv) విడుదల లేదా జారీ ధరలు (Issue Prices):** ప్రజా పంపిణీ వ్యవస్థకు ప్రభుత్వం విడుదల చేసే ధరలను విడుదల ధరలు అందురు. ప్రజా పంపిణీ వ్యవస్థలో చౌకధరల దుకాణాలు భాగంగా

నుండును. ఈ దుకాణాల ద్వారా పంపిణీ అయ్యే నిత్యావసర వస్తువుల ధరలను ప్రభుత్వమే నిర్ణయించును.

**(v) బఫర్ నిల్వలు (Buffer Stocks):** వ్యవసాయ వస్తువుల ధరలలో అస్థిరత్వమును తగ్గించుటకు ప్రభుత్వం పంట దిగుబడి ఎక్కువగా నున్న కాలంలో కొనుగోలు చేసి, నిల్వచేసి పంటల దిగుబడి తక్కువగా నున్నపుడు మార్కెట్ ధరకంటే తక్కువ ధరలకు వినియోగదారులకు విక్రయించవలయును. ఈ లక్ష్యాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం ఆహార ధాన్యాలను నిల్వచేసే విధానమును బఫర్ నిల్వలు అందురు.

**(vi) దిగుమతులు:** ధరలలో స్థిరత్వమును సాధించుటకు ఆహార ధాన్యాల దిగుమతులు గూడా ప్రముఖ పాత్ర వహించును. దేశంలో ఆహార ధాన్యాలకు కొరత ఏర్పడినపుడు, ప్రభుత్వం ఆహార ధాన్యాలను దిగుమతి చేసుకొని ధరల పెరుగుదలను అరికట్టును.

***